

బోయినపల్లి: కొదురుపాకలో మొక్క నాటుతున్న ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, డీఎఫ్‌వో బాలమణి



గంభీరావుపేట: మొక్క నాటి నీళ్లు పోస్తున్న నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, ప్రజాప్రతినిధులు

# పచ్చని పండుగ

## ఊరూరా ఘనంగా హరితోత్సవం

- ఉత్సాహంగా పాల్గొన్న ప్రజలు
- మొక్కలు నాటి నీళ్లు పోసిన ప్రముఖులు
- వేములవాడ, కోనరావుపేట, బోయినపల్లిలో పాల్గొన్న ఎమ్మెల్యేలు రమేశ్‌బాబు, సుంకె
- రగుడులో కలెక్టర్ అనురాగ్ జయంతి, నర్మాలలో నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి హాజరు



రాజన్న సిరిసిల్ల, జూన్ 19(నమస్తే తెలంగాణ) : తెలంగాణ దశాబ్ది వేడుకల్లో భాగంగా హరితోత్సవం జిల్లా వ్యాప్తంగా ఉత్సాహంగా సాగింది. ప్రతి పల్లె, గ్రామం, పట్టణాల్లో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కలు నాటి, నీళ్లు పోసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ముందుగా మొక్కలు నాటే ప్రాంతాలను ముగ్గులు వేసి అందంగా అలంకరించారు. ఆయా చోట్ల ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మొక్కల ప్రాముఖ్యతను, పచ్చదనం పెంపు కోసం రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని వివరించారు. కాగా, వేములవాడ రూరల్ మండలం హన్మాజీ పేటలో పాఠశాలల విద్యార్థులు హరితహారంపై అవగాహన ర్యాలీ తీశారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని రగుడు వద్ద కలెక్టర్ అనురాగ్ జయంతి, టీటీపీడీసీ చైర్మన్ గూడూరి ప్రవీణ్, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, ఆర్‌బీ ఎస్ చైర్మన్ గడ్డం నర్సయ్య, గ్రంథాలయ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, కౌన్సిలర్లు, కొత్త బైపాస్‌రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటారు. గంభీరావుపేట మండలం నర్మాలలో నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, అదనపు కలెక్టర్ సత్యప్రసాద్, వేములవాడ పట్టణం, కోనరావుపేట మండలంలో ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్‌బాబు, బోయినపల్లి మండలం కొదురుపాకలో చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఎస్పీ అఖిల్‌మహాజన్, డీఎస్పీ నాగేంద్రాచారి మొక్కలు నాటారు. ముస్తాబాద్ మండలంలో ఎంపీపీ జనగామ శరత్‌రావు, జడ్పీటీసీ నర్సయ్య, ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ కల్వకుంట్ల గోపాల్‌రావు, టీఆర్‌ఎస్ నాయకులు అక్కరాజు శ్రీనివాస్, బొంపెల్లి సురేందర్‌రావు, తంగళ్లపల్లిలో ఎంపీపీ మానస, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు రాజన్న, ఇల్లంతకుంట మండలంలో జడ్పీ వైస్‌చైర్మన్ సిద్ధం వేణు, ఎంపీపీ ఊట్కూరి వెంకటరమణారెడ్డి, ఎంపీడీవో మీర్జా, ఎల్లారెడ్డిపేట మండలంలో జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య మొక్కలు నాటారు.



రుద్రంగి: కస్తూర్బా గాంధీ పాఠశాల ఆవరణలో మొక్క నాటుతున్న ఎంపీపీ, సెస్ డైరెక్టర్, ప్రజాప్రతినిధులు, అధికారులు



కోనరావుపేట: నాటిన మొక్కకు నీళ్లు పోస్తున్న ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్‌బాబు



తెలంగాణచౌక్: సిరిసిల్ల టౌన్ పోలీస్ స్టేషన్‌లో మొక్క నాటి నీళ్లు పోస్తున్న ఎస్పీ అఖిల్ మహాజన్, పక్కన ఏఎస్పీ చంద్రయ్య, డీఎస్పీలు



వేములవాడ: పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్క నాటుతున్న సిబ్బంది



వేములవాడ: మెప్మా సిబ్బందితో కలిసి మొక్క నాటుతున్న కమిషనర్ అన్వేశ్



ఎల్లారెడ్డిపేట: హరితోత్సవంలో పాల్గొన్న ఎంపీపీ, జడ్పీటీసీ, అధికారులు



బోయినపల్లి: కొదురుపాకలో హరితహారం ఫొటోలను వీక్షిస్తున్న ఎమ్మెల్యే రవిశంకర్, అధికారులు

కోనరావుపేట: సుద్దాల గ్రామానికి చెందిన ప్రకృతి ప్రకాశ్ కూతురు బ్లెస్సీ తాను సేకరించిన లక్షా పదివేల సీతాఫల విత్తనాలతో థ్యాంక్యూ కేసీఆర్ అంటూ కృతజ్ఞతతో శుభాకాంక్షలు తెలిపింది



సిరిసిల్ల రూరల్: తంగళ్లపల్లి మండల పరిషత్ ఆవరణలో మొక్క నాటుతున్న ఎంపీపీ మానస, ప్రజాప్రతినిధులు

బోయినపల్లి: మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, జడ్పీ చైర్‌పర్సన్ అరుణ, డీఎఫ్‌వో బాలమణి



